

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీలతో కలెక్టర్ సమావేశం

**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 01:**

మహబూబ్‌నగర్‌రంగారెడ్డిహైదరాబాద్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో జరిగిన సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు. మిగతా 2 లో




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి జోగులాంబ గద్వాల నారాయణపేట



శుక్రవారం 02 అక్టోబర్ 2026 పేజీలు:11


# సీఎంఆర్‌ఎఫ్‌లో 'మేఘా' మార్క్!



- పేదింటి పెద్దదిక్కు.. 'మేఘా' భరోసా - 34 నెలల్లో రూ.20 కోట్ల మేర సాయం.. 7,872 మంది లబ్ధిదారులు
- ఎల్‌ఓసీ ద్వారా మరో 469 మందికి రూ.9.18 కోట్ల వైద్యసాయం



**వనపర్తి, అక్టోబరు 1 (ప్రజాజ్యోతి):**

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్), లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసీ) ద్వారా పేద కుటుంబాలకు వైద్యసాయం అందించడంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వ సాయం సకాలంలో అందేలా ఎమ్మెల్యే కార్యాలయం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి దరఖాస్తు నుంచి సాయం మంజూరయ్యే వరకు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. మిగతా 2 లో

## అటవీ భూములకు రక్షణ కల్పించాలి

- అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలు, చెట్ల నరికివేతను అరికట్టాలి
- జిల్లాలో 521 చిత్తడి నేలల గుర్తింపు..

క్షేత్రస్థాయిలో పరిశీలనకు ఆదేశం- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి బ్యూరో):**




జిల్లాలో అటవీ ప్రాంతాలను పరిరక్షించడంతో పాటు అటవీ భూముల్లో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలను కట్టడి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.అటవీ భూముల పరిరక్షణ, చిత్తడి నేలల గుర్తింపు, ప్రభుత్వ భూముల కేటాయింపు తదితర అంశాలపై గురువారం కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో అటవీ, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మిగతా 2 లో

## లక్కీ డ్రా ద్వారా డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక



- లక్కీ డిప్ ద్వారా 192 డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ల కేటాయింపు

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)**

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్ డిపో వెనుక నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలోని 192 ఫ్లాట్లను లబ్ధిదారులకు లక్కీడ్రా ద్వారా కేటాయించారు.గురువారం ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ లబ్ధిదారుల సమక్షం లో ఫ్లాట్ల కేటాయింపును నిర్వహించారు. మిగతా 2 లో



# సీఎంఆర్ఎఫ్‌లో 'మేఘా' మార్క్!

మొదటిపేజీ తరువాయి



2026 అక్టోబర్ 2 నాటికి వనపర్తి నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా 7,872 మంది లబ్ధిదారులకు రూ.19,98,40,700 మేర ఆర్థికసాయం అందినట్లు వెల్లడించింది. అదేవిధంగా అత్యవసర, ఖరీదైన వైద్యం అవసరమైన వారికి ఎల్ఓసీ ద్వారా 469 మందికి రూ.9,18,50,000 విలువైన వైద్యసాయం అందించినట్లు పేర్కొంది.వనపర్తిహైదరాబాద్‌లో ప్రత్యేక సిబ్బందిసీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వనపర్తి, హైదరాబాద్‌లో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది. దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన పత్రాల సమీకరణ, సంబంధిత అధికారులతో సమన్వయం, తదుపరి చర్యలను సిబ్బంది పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొంది. ప్రతి నెలా సీఎంఆర్ఎఫ్ కోసం సుమారు 1,200 నుంచి 1,500 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించేందుకు సహకరిస్తున్నట్లు తెలిపింది. అత్యవసర వైద్య అవసరాలకు సంబంధించి నెలకు సుమారు 15 నుంచి 20 ఎల్ఓసీ కేసుల పరిష్కారానికి సహకరిస్తున్నట్లు పేర్కొంది.పార్టీలకతీతంగా..అర్హత ఉన్న పేద కుటుంబాలకు పార్టీలకతీతంగా ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది. లబ్ధిదారులకు కనీసం రూ.10 వేల నుంచి అవసరాన్ని బట్టి రూ.56 లక్షల వరకు ఆర్థికసాయం అందుతున్నట్లు పేర్కొంది. అనారోగ్యంతో కుటుంబాలు అప్పులపాలు కాకుండా, ఆర్థిక ఇబ్బందుల కారణంగా మెరుగైన వైద్యం దూరం కాకుండా ప్రభుత్వ పథకాల ద్వారా అందే సహాయాన్ని సకాలంలో అందించడమే లక్ష్యంగా ఈ వ్యవస్థను కొనసాగిస్తున్నట్లు వెల్లడించింది.

# అటవీ భూములకు రక్షణ కల్పించాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా అటవీ ప్రాంతాల్లో అక్రమ ఖనిజ తవ్వకాలు, ఇసుక తవ్వకాలు, చెట్ల నరికివేత వంటి కార్యకలాపాలను అరికట్టేందుకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలను కలెక్టర్ సమీక్షించారు. అటవీ ప్రాంతాల్లో రెవెన్యూ పట్టాల కింద ఉన్న భూములకు సంబంధించిన వివరాలను మండలాల వారీగా పరిశీలించి, పూర్తి సమాచారాన్ని సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

### 521 చిత్తడి నేలల గుర్తింపు:

జిల్లాలో గుర్తించిన 521 చిత్తడి నేలల్లో ఆరు ప్రాంతాలకు సంబంధించిన ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన ప్రాంతాలను స్పష్టంగా గుర్తించి, క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.
చిత్తడి నేలల గుర్తింపు, పరిశీలన ప్రక్రియలో నీటిపారుదల, మత్స్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి, ఖచ్చితమైన సమాచారంతో నివేదికలు రూపొందించాలని స్పష్టం చేశారు.

### రహదారి కోసం ప్రభుత్వ భూమి గుర్తింపు

కోడంగల్‌కోస్గి రహదారికి సంబంధించి వెంకటాపూర్ గ్రామ సమీపంలోని సర్వే నంబర్ 23లో జాతీయ రహదారుల శాఖకు కేటాయించిన ప్రభుత్వ భూమికి సంబంధించిన వివాదాలను పరిశీలించి స్పష్టమైన నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కొత్తగా మంజూరైన గుడేబల్లూరు వరకు రహదారి నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ భూమిని గుర్తించి, సంబంధిత శాఖకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### పిల్లలమర్రిపై ప్రత్యేక దృష్టి:

పిల్లలమర్రి ప్రాంతానికి సంబంధించిన అంశాలపై పర్యాటక శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి, అందిన వివరాలను ధ్రువీకరించిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అటవీ, రెవెన్యూ, నీటిపారుదల, మత్స్య, పర్యాటక తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ భూములు, అటవీ ప్రాంతాలు, సహజ వనరులను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి, జిల్లా అటవీశాఖ అధికారి ఎం. నవీన్‌రెడ్డి, సహాయ కలెక్టర్ (శిక్షణలో) సాయి శివాని, ఆర్డీవో నవీన్, సంబంధిత రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీలతో కలెక్టర్ సమావేశం

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశానికి బీఆర్ఎస్ తరపున పార్టీ ప్రతినిధులు హాజరయ్యారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ,ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా తదితర అంశాలపై అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని అధికారులు సూచించారు.



# లక్కీడ్రా ద్వారా డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హత కలిగిన లబ్ధిదారులకు లక్కీ డ్రా ద్వారా తో బ్లాక్, ఫ్లాట్ నెంబర్లను కేటాయించి ఎలాంటి పొరపాట్లు,అనుమానాలకు తావులేకుండా వివిధ ప్రజాప్రతినిధులు,అర్హులుగా ఖరారైన దరఖాస్తుదారుల సమక్షంలో వీడియోగ్రఫీమధ్య పారదర్శకంగా కేటాయింపు ప్రక్రియను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతు చివరిదశ పనులను లబ్ధిదారులే స్వయంగా చేసు కుంటే,అందుకు సంబంధించిన నిధులను నేరుగా లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.లబ్ధిదారులు ఇబ్బందులు లేకుండా త్వరగా తమ ఇళ్లలోకి చేరేలా అవసరమైన చర్యలు చేపట్టాలని,ఇళ్లకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ లబ్ధిదారులు తమకు కేటాయించిన బ్లాక్,ఫ్లాట్‌లలో చివరి దశలో ఉన్న పనులను సంబంధిత అధికారులతో సమన్వయంచేసుకుని త్వరగా పూర్తి చేయించుకోవాలన్నారు.కార్యక్రమంలోనాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, పి.డి హౌసింగ్ గోపాల్ నాయక్,ఆర్.డి.ఓ అర్చన, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి,కౌన్సిలర్లు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



# చిన్నోనిపల్లి లింక్ కెనాల్ ను ఆర్ .డి. ఎస్ సింధనూర్ 43.85 కిలోమీటర్ వద్ద కలపండి.

## కలెక్టర్ ,ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ గార్లకు వినతిపత్రం ఇచ్చిన సింధనూర్ సర్పంచ్, మాజీ ఎంపీటీసి

**ఆలంపూర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**





అయిజ మండలంలోని ఆర్. డి .ఎస్ కెనాల్ కు చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుంచి కలిపే లింక్ కెనాల్ ను 43.85 .12వా వద్దకిలోమీటర్ వద్ద కలపాలని సర్పంచ్ ఇంద్రసేన గౌడ్, మాజీ ఎంపీ.టీ.సీ సుధారాణి రవిరెడ్డి.బుధవారం వినతిపత్రం ఇచ్చారు. లింక్ కెనాల్ ఏర్పాటు సర్వే కోసం మంగళవారం ఇరిగేషన్ అధికారులు రావడంతో సింధనూర్, తొత్తినోనిదొడ్డి, కుట్కనూర్, కొత్తపల్లి రైతులు అభ్యంతరం చెప్పారు. ఇప్పటికే అధికారులు ఆర్. డి. ఎస్ లోకి లింక్ కెనాల్ ను 45.03 12వా కింద కిలోమీటర్ వద్ద కలిపేందుకు నిర్ణయించారు. ఈ విధంగా చేయడంతో నాలుగు గ్రామాల రైతులకు చెందిన 1500 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం లేదు. అందువల్ల ఇరిగేషన్ అధికారుల అలైన్ మెంట్ ను మార్చి రైతులకు చిన్నోనిపల్లి లింక్ కెనాల్ ద్వారా సాగునీరు అందే అవకాశం ఉన్న 12వా డిస్ట్రిబ్యూటర్ వద్ద కలపాలని ఆర్. డి. ఎస్ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ తనగల సీతారామిరెడ్డి, అయిజ మాజీ ఎంపీపీ ఉప్పల ప్రహల్లాధ రెడ్డి, సర్పంచ్ తిమ్మోతి, నాయకులు సింధనూర్ జనార్ధన్ గౌడ్, ఉప్పల మల్లేష్ లతో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ విషయంపై కలెక్టర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ సానుకూలంగా స్పందించి 12వా రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## పట్టభద్రులు బాధ్యతగా ఓటు నమోదు చేసుకోవాలి

### - ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం

### మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి, అక్టోబరు 1 (ప్రజాజ్యోతి):**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన పట్టభద్రులు బాధ్యతగా ఓటు నమోదు చేసుకోవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కోరారు. గురువారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సంబంధించి ఆర్డీవో సుబ్రమణ్యానికి ఆయన దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదన్నారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. క్వాలిఫైయింగ్ తేదీకి కనీసం మూడేళ్ల ముందు డిగ్రీ లేదా సమాన అర్హత పొందిన పట్టభద్రులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదుకు అర్హులు. అర్హులైన వారు ఫారం18 ద్వారా గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆయన వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, నాగన్న యాదవ్, గౌడ్ నాయక్, స్టార్ రహీం, సయ్యద్ జమీల్, మంద రాము తదితరులు ఉన్నారు.



## చిన్న కాళ్లకు పెద్ద బూట్లు విద్యార్థులకు ఇబ్బందులు తల్లిదండ్రుల ఆగ్రహం

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 01:**

రాజోలి మండలం తెలంగాణ ప్రభుత్వంలో మన రాష్ట్రమంతటా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేసిన బూట్ల సైజుల విషయంలో నిర్లక్ష్యం వెలుగుచూసింది. జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం తుమ్మిళ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటో తరగతి విద్యార్థులకు వారి కాళ్లకు సరిపోని పెద్ద సైజు బూట్లు అందజేశారు.బూట్లు వదులుగా ఉండటంతో చిన్నారులు వాటిని ధరించి నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో 1 నుంచి 5వ తరగతి వరకు వేల మంది విద్యార్థులకు ఇదే తరహాలో బూట్లు సరఫరా చేసినట్లు సమాచారం.విద్యార్థుల వయస్సు కాళ్ల పరిమాణానికి అనుగుణంగా సైజులు కేటాయించకుండా సరఫరా చేయడంపై తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.విద్యార్థులకు సరైన సైజు బూట్లు అందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు అధికారులను కోరుతున్నారు.



## స్నేహితుడు అనారోగ్యముతో మరణించడంతో ఆ కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

**గద్వాల ప్రజా జ్యోతి అక్టోబర్ 01:**

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో 20082009 లో 10 వ తరగతి బ్యాచ్‌లో కలిసి చదువుకున్న స్నేహితులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు.తమ క్లాస్‌మేట్,ధరూర్ గ్రామానికి చెందిన రాజేష్ అనారోగ్యంతో బాధపడుతూ రెండు నెలల క్రితం మృతి చెందడంతో,ఆయన కుటుంబాన్ని పరామర్శించి మీకు అండగా మేమున్నాము అని రాజేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,వారి కష్టాల్లో తాము కూడా భాగస్వాములమనే భరోసా కల్పిస్తూ రూ.36,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ,స్నేహం అనేది చదువుకునే రోజులతోనే ముగిసిపోదని,ఆపద సమయంలో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని తెలిపారు.రాజేష్ కుటుంబానికి తమ వంతు సహాయం అందించడం ద్వారా మానవత్వం,స్నేహబంధానికి ఆదర్శంగా నిలిచిన 20082009 బ్యాచ్ స్నేహితులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు ధరూర్ రవి,శ్రీనివాస్ మహారాజు, దాసు, బాషా, శివ, రంగప్ప,జాంపల్లి సవారన్న,దౌలన్న,శ్రీనివాసులు శ్రీను,గోవింద్,సురేష్ తదితరులు ఉన్నారు.



## వడ్డేపల్లిలో వీధి కుక్కల నియంత్రణ చర్యలు



**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 01:**



జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వడ్డేపల్లి పురపాలక సంఘం పరిధిలో వీధి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టారు.పట్టణంలోని అన్ని వార్డులు, ప్రధాన వీధుల్లో సంచరిస్తున్న కుక్కలను మున్సిపల్ సిబ్బంది పట్టుకున్నారు.పట్టుకున్న కుక్కలను అనిమల్ బర్త్ కంట్రోల్ ఏబీసీ సెంటర్ గద్వాలకి తరలించారు.అక్కడ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కుక్కలకు స్టెరిలైజేషన్ చేయించేందుకు చర్యలు చేపట్టారు.ప్రజల భద్రత ముఖ్యంగా చిన్నారులు,వృద్ధుల రక్షణకు ఈ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎస్.అశోక్ రెడ్డి మాట్లాడుతూ,వీధి కుక్కల నియంత్రణకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కుక్కల సంఖ్యను నియంత్రించడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ విధంగా కుక్కల సమస్యలను పరిష్కరించే వరకు పట్టణ ప్రజలు కూడా సహకరించాలని కమిషనర్ కోరారు.

# సిఈసి ను తొలగించాలి ఎస్ఐఆర్ ను నిలిపివేయాలి

## అఖిలపక్షం ఆధ్వర్యంలో ర్యాలీ,ఐ డిఓసి కార్యాలయం ఎదుట ధర్నా

**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 01:**

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని,ఎస్ ఐ ఆర్ ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని జోగులాంబ గద్వాల జిల్లా అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం నుంచి అఖిలపక్ష నాయకులు ర్యాలీ నిర్వహించి ఐడిఓసి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేర్ నరసింహ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ,ఎన్నికల కమిషన్‌లోని సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తోందని విమర్శించారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ద్వారా అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయే ప్రమాదం ఉందని ఆరోపిస్తూ, ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, రాజ్యాంగబద్ధతను కాపాడాలని,గతంలో ఉన్న విధానానికి అనుగుణంగా ఎన్నికల



కమిషన్ నియామక వ్యవస్థను కొనసాగించాలని నాయకులు కోరారు. అన్యాయంగా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన అర్హులైన పౌరుల పేర్లను తిరిగి చేర్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు.అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి,సీపీఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహేందర్,డీసీసీ జిల్లా కార్యదర్శి మధు నాయుడు,ఎస్సీ,ఎస్టీ రాష్ట్ర వైస్ చైర్మన్ శ్రీనివాస్,బీఆర్ఎస్వీ కుర్వ



పల్లయ్య, టీపీఎఫ్ శంకర ప్రభాకర్,టీజేఎస్ శ్రీనివాస్, సీపీఐ,ఎంఎల్ కార్తీక్, సీపీఐ,ఎంఎల్ ప్రజాపంథా హరీష్, బీఎస్పీ మణికుమార్, బీఆర్ఎస్ గంజిపేట రాజు,అవాజ్ రేహమతుల్లా, బహుజన రాజ్య సమితి వినోద్,రైతాంగ సమితి గోపాల్ యాదవ్,పీవైఎల్ దానయ్య,ఆర్ఆర్ఎస్ కృష్ణ,టీయూసీఐ రంగన్న తదితరులు పాల్గొన్నారు.

---

# సోషల్ మీడియాలో మైనర్ల రక్షణకు చట్టపరమైన భద్రతలు

## - సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతించిన ఆర్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ

**వనపర్తి, అక్టోబరు 1 (ప్రజాజ్యోతి):**

సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, ఇతర డిజిటల్ మధ్యవర్తిత్వ సంస్థలు మైనర్లకు సంబంధించిన భారతీయ చట్టాలను తప్పనిసరిగా పాటించేలా చట్టబద్ధమైన వ్యవస్థను రూపొందించే అంశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ (ఆర్‌డీఎస్) స్వాగతించింది. మైనర్లు స్వతంత్రంగా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లతో ఒప్పందాలు చేసుకునే విషయంలో భారత చట్టాల్లో ఉన్న 18 ఏళ్ల వయోపరిమితిని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో బాలల రక్షణ కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆర్‌డీఎస్.. పిల్లల ఆన్‌లైన్ భద్రతకు ఈ పరిణామం కీలకమని తెలిపింది. సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పిల్లలు ఆన్‌లైన్ లైంగిక దోపిడీ, గ్రూమింగ్, అక్రమ రవాణా, సెక్స్టార్షన్, సైబర్ వేధింపులు వంటి ముప్పులను ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొంది. ఆర్‌డీఎస్ డైరెక్టర్ చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ.. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను భారతీయ చట్టాల పరిధిలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించేలా చేసేందుకు సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు ముఖ్యమైన ముందడుగు అన్నారు. పిల్లలు ఆన్‌లైన్‌లో ఎక్కువ సమయం గడుపుతున్నప్పటికీ అక్కడి ప్రమాదాలను పూర్తిగా అర్థం చేసుకునే స్థితిలో ఉండరని పేర్కొన్నారు. పర్యవేక్షణ లేకుండా సోషల్ మీడియా వినియోగించడం వల్ల గ్రూమింగ్, లైంగిక వేధింపులు, ఇతర దోపిడీలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఆన్‌లైన్‌లో ప్రారంభమయ్యే ముప్పులు చివరకు లైంగిక దోపిడీ, అక్రమ రవాణా వంటి పరిస్థితులకు దారితీసే అవకాశం ఉన్నందున డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లపై మరింత జవాబుదారీతనం, బలమైన రక్షణ చర్యలు అవసరమని తెలిపారు.






**జేఆర్‌సీ పిటిషన్‌తో..**

రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ.. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జేఆర్‌సీ) భాగస్వామి సంస్థగా పనిచేస్తోంది. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించే పిల్లలకు మరింత బలమైన రక్షణ కల్పించాలన్న ఉద్దేశంతో జేఆర్‌సీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రస్తుత చట్టాల ప్రకారం మైనర్లు స్వతంత్రంగా చేసుకునే ఇటువంటి ఒప్పందాల చెల్లుబాటుపై ప్రశ్నలు ఉన్నప్పటికీ, వారు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో స్వతంత్రంగా ఖాతాలు సృష్టించి నిర్వహించగలుగుతున్నారనే అంశాన్ని పిటిషన్‌లో ప్రస్తావించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలిస్తామని కోర్టుకు తెలిపింది. దేశవ్యాప్తంగా 782 జిల్లాల్లో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల నెట్‌వర్క్‌గా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ కొనసాగుతోంది. పిల్లలపై, ముఖ్యంగా డిజిటల్ రంగంలో పెరుగుతున్న కొత్త తరహా ముప్పులను గుర్తించి నివారించేందుకు సమాజాలు, ప్రభుత్వాలు, చట్ట అమలు సంస్థలతో కలిసి పనిచేస్తోంది.

---

# శ్రీ సింధుజ హాస్పిటల్ ను ప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే

**గద్వాల ప్రజా జ్యోతి అక్టోబర్ 01:**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మాచర్ల గ్రామంలో నూతన సింధుజ హాస్పిటల్ ప్రారంభానికి డాక్టర్ ఆహ్వాన మేరకు ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు.నూతన సింధుజ హాస్పిటల్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగినది.ఎమ్మెల్యే కి, డాక్టర్ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. హాస్పిటల్ లో ఎమ్మెల్యే మొదట బిపి చెకప్ చేయించుకోవడం జరిగినది.డాక్టర్ తో ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్,జిల్లా సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు,సింగల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి,మాజీ సర్పంచ్ సిద్ది రామప్ప, నాయకులు ఆలీ రాజ గౌడ్ ,రాజప్ప గౌడ, ఆనంద్,నరసింహులు యువ నాయకులు మహబూబ్,వినోద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





ప్రజాజ్యోతి
శుక్రవారం 02 అక్టోబర్ 2026

# కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో ఒకరోజుఒక గంట' స్వచ్ఛతా కార్యక్రమం

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి)అక్టోబర్**

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవా2026'లో భాగంగా కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం ప్రాంగణంలో ఒకరోజుఒక గంట అందరం కలిసి స్వచ్ఛతా కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎస్.అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత స్వచ్ఛతను ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలి స్వచ్ఛ వడ్డేపల్లి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు,ఆశా వర్కర్లు,స్థానిక ప్రజలు పాల్గొని శ్రమదానం చేశారు.







# డీజేఎఫ్ 11వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 01:**

అయిజ పట్టణంలోని ఉత్తనూర్ రోడ్డులో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దళిత జర్నలిస్ట్ ఫోరం 11వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ జనరల్ సెక్రటరీ సంకాపురం రాముడు,మరియు అయిజ మండలం సంకాపురం మాజీ సర్పంచ్ సుజాత చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రస్తుత కౌన్సిలర్ జెమిని మద్దిలేటి మాట్లాడుతూ,దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ నాయకత్వంలో సంస్థ రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు.ప్రతి ఏడాది నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభల మాదిరిగానే ఈసారి కూడా 11వ రాష్ట్ర మహాసభలకు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్,జిల్లా నాయకులు రిపోర్టర్ ఆంజనేయులు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కులాంతర వివాహం జంటలకు ప్రోత్సాహక బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

## -అర్హులైన జంటలకు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





**గద్వాల ప్రజా జ్యోతి అక్టోబర్ 01:**

గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ ఛాంబర్‌లో ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్రోత్సాహక మొత్తానికి సంబంధించిన గద్వాల నియోజకవర్గానికి చెందిన 8 మంది జంటలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.2.50 లక్షల రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు గురువారం అందజేశారు.చెక్కులు అందించిన అనంతరంజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న కులాంతర వివాహ ప్రోత్సాహక పథకం కింద గద్వాల నియోజకవర్గానికి చెందిన 8 మంది,అలంపూర్ నియోజకవర్గానికి చెందిన 5 మంది మొత్తం 13 కులాంతర వివాహ జంటలకు ప్రోత్సాహక బహుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.ఒక్కో జంటకు రూ.2.50 లక్షల చొప్పున మొత్తం 13 మందికి రూ.32.50 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. మంజూరైన ప్రోత్సాహక మొత్తాన్ని ఎస్సీ అభివృద్ధి శాఖ ద్వారా సంబంధిత జంటల పేర్లపై ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో బాండ్లుగా అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు.కులాంతర వివాహాల ద్వారా కుల,సామాజిక భేదాలను అధిగమించి సమానత్వ భావన పెంపొందుతుందని తెలిపారు.గద్వాల ఎమ్మెల్యేమాట్లాడుతూ, కులాంతర వివాహాలను ప్రోత్సహించడం ద్వారా సామాజిక సామరస్యం మరింత బలోపేతం అవుతుందని అర్హులైన కులాంతర వివాహ జంటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు వారి భవిష్యత్ జీవితానికి ఉపయోగపడేలా ఉంటాయని,అర్హత కలిగిన ప్రతి జంట ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు, ఎస్సీ సంక్షేమ శాఖ శాఖల అధికారులు, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్,అధికారులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు లైఫ్ సైన్స్ విభాగం



**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 01:**

మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ఎమ్మెల్యే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా స్వాగత వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాష అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాష విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణ, పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. డిగ్రీ స్థాయి అనేది విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన ఘట్టమని,ఈ సమయంలో సమయాన్ని వృథా చేయకుండా లైబ్రరీ, కళాశాలలోని వనరులను,అధ్యాపకుల అనుభవాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. నాణ్యమైన విద్యతో పాటు సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థులు పరిశోధనాత్మక ఆలోచనా ధోరణిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.కళాశాలలో లభించే ప్రతీ అవకాశాన్ని ఉపయోగించుకుంటూ విద్యార్థులు తమలోని నైపుణ్యాలను వెలికితీసి, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే చంద్రమోహన్ కోఆర్డినేటర్ ఏ.రాధిక, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వి. సురేందర్ రెడ్డి,డాక్టర్ కరుణాకర్,డాక్టర్ వెంక టేశ్వరమ్మ, డాక్టర్ హరినాథ్,డాక్టర్ గణేష్, అధ్యాపకులు, నాన్- టీచింగ్ సిబ్బంది మరియు ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు పాల్గొని నూతనంగా చేరిన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్య క్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.



# అకాల మృతిచెందిన సహోద్యోగి కుటుంబానికి 108 సిబ్బంది భరోసా

## – జహంగీర్ కుటుంబానికి 108 సిబ్బంది రూ.3,05,500 ఆర్థిక సాయం

**గద్వాల(ప్రజా జ్యోతి) అక్టోబర్ 01:**

గద్వాల జిల్లాకు చెందిన 108 అత్యవసర వైద్య సాంకేతిక నిపుణుడు ఈ.యం.టీ.జహంగీర్ బాషా ఆగస్టు నెలలో 16 తేదిన హార్ట్ స్ట్రోక్‌కు గురై మృతి చెందారు. ఆయన అకాల మరణంతో కుటుంబం తీవ్ర విషాదంలోకి వెళ్లింది.ఈ క్లిష్ట సమయంలో జహంగీర్ కుటుంబానికి అండగా నిలవాలనే మానవతా దృక్పథంతో 108 సిబ్బంది స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం అందించారు.జహంగీర్ కుటుంబం లోని ఇద్దరు చిన్నారుల భవిష్యత్ భద్రతను దృష్టిలో ఉంచుకుని,వారి పేర్లపై సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఒక్కొక్కరి పేరుపై రూ.1,50,000 చొప్పున మొత్తం రూ.3,00,000 డిపాజిట్ చేశారు. అదనంగా కుటుంబానికి రూ.5,500 నగదు అందజేశారు.మొత్తం ఆర్థిక సహాయం: రూ.3,05,500/–ఈ సందర్భంగా జహంగీర్ భార్య యాస్మిన్ బాషా,తమ కుటుంబానికి అండగా నిలిచి పిల్లల భవిష్యత్ భద్రత కోసం ఆర్థిక సహాయం అందించిన 108 సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గద్వాల్ జిల్లా కోఆర్డినేటర్ డి. రత్నమయ్య,పైలట్ శ్రీనివాస్ రెడ్డి,తిమ్మప్ష్,



ఎసైయ్య,ఆంజనేయులు,నర్సింహులు,ఈదన్న,అంబేద్కర్,శ్రీనివాసులు తదితర 108 సిబ్బందిపాల్గొన్నారు.జహంగీర్ కుటుంబానికి 108 సిబ్బంది అందించిన ఈ సహాయం మానవతా విలువలకు,ఉద్యోగుల ఐక్యతకు,పరస్పర సహకారానికి మరియు ఉద్యోగ కుటుంబ స్ఫూర్తికి







నిదర్శనంగా నిలిచింది.మనలో ఒకరు కష్టాల్లో ఉన్నప్పుడు మనమంతా ఒక కుటుంబంగా అండగా నిలబడాలి.జహంగీర్ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి 108 సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు.

# వృద్ధుల అనుభవాలు సమాజానికి మార్గదర్శకం- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి బ్యూరో):**

వృద్ధుల అనుభవాలు, సహనం, జీవన విలువలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, వారి సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వ హించిన సీనియర్ సిటిజన్స్ డే కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబంలో, సమాజంలో వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. యువతకు వృద్ధులు అందించే సూచనలు, జీవన అనుభవాలు, విలువలు ఎంతో అమూల్యమైనవని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పెద్దలతో చర్చించి సమస్యలను పరిష్కరించుకునే సంప్రదాయం ఇప్పటికీ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని, వారి అనుభవాలను పరిపాలనలోనూ వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

### వృద్ధులపట్ల ప్రత్యేక శ్రద్ధతోసేవలందించాలి..

ప్రజావాణికి వచ్చే వృద్ధులకు అధికారులు ప్రత్యేక శ్రద్ధతో సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. దూర ప్రాంతాల నుంచి కార్యాలయాలకు వచ్చే వృద్ధుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, అవసరం లేకుండా వారు పదేపదే కార్యాలయాల



చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.వృద్ధాప్య పెన్షన్లు, సీనియర్ సిటిజన్స్ చట్టం తదితర ప్రభుత్వ పథకాలు, చట్టపరమైన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆస్తులు, వారసత్వ హక్కులపై వృద్ధులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

### ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

వృద్ధులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజూ నడక, తగిన వ్యాయామం చేయడంతో పాటు ఆరోగ్య



కరమైన ఆహారం తీసుకోవాలని, కనీసం ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.సీనియర్ సిటిజన్స్ కమిటీ సమావేశాల్లో ప్రస్తావించిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ వృద్ధులకు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి ఇందిరా, జెడ్పీసీఈఓ ఇన్‌చార్జ్ డీపీఓ వెంకటరెడ్డి, డీఆర్‌డీఓ నర్సింహులు, డీఎంహెచ్‌ఓ డా. ఎ. శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడేబల్లూర్ మహాలక్ష్మి దేవాలయంలో సియం రెవంత్ రెడ్డి సద్బుద్ధిని ప్రసాదించమని ప్రతేక పూజలు

**కృష్ణా అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)**

క్రిష్ణ మండలం గుడేబల్లూరు మహాలక్ష్మి దేవాలయంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు నల్లె నర్సప్ప అధ్యక్షతన ఇటీవల ఢిల్లీ సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి గారు హిందూ దేవుళ్ళ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వారికి సద్బుద్ధిని ప్రసాదించాలని దేవుళ్లను కించపరిచేలా విభేదించే మాటలు మాట్లాడకుండా జ్ఞానోదయం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాంరెడ్డ్ గారు.హిందువుల నమ్మకం భగవంతుడు సర్వంతర్యామి అని పుట్టా చెట్టు అన్నింటిలో భగవంతుడు ఉన్నాడని నమ్మకంతో నడుచుకుంటారని అలాంటిది శివుడు దక్షిణాది దేవుడని శ్రీరాముడు ఉత్తరాది దేవుడని దేవుళ్లను బీదరిక అనే విభజించి హిందువుల మనోభావాలు దెబ్బతీసేలాగా ప్రవర్తించడం సరికాదని ఎవరి మెప్పుపొందడానికి ఇలాంటి వ్యాఖ్యలు చేశారని.గతంలో కూడా రేవంత్ రెడ్డికి ఇలాంటి వ్యాఖ్యలు చేశారని హిందువుల తగిన బుద్ధి చెప్తారని





అన్నారు.అందువలన మహాలక్ష్మి అమ్మవారు దయ వల్ల రేవంత్ రెడ్డికి సబ్బుద్ధిని ప్రసాదించి హిందువుల పట్ల హిందూ దేవుళ్ళ పట్ల నమ్మకం కలిగేలా బుద్ధిని ప్రసాదించాలని పూజలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బలం నుండి జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు వెంకటరములు మండల ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర కీసర్మోచి మండల అధ్యక్షుడు మల్లారెడ్డి కూడా బీజేపీ మండల అధ్యక్షుడు మొట్టమొల సురేష్ జిల్లా కార్యదర్శి కనకరాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు వాకిటి మల్లేష్ వివిధ గ్రామాల భూత అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఉదండపూర్ ఆర్అండ్ఆర్ సమస్యలకు ప్రత్యేక చర్యలు

## - 15 రోజులకు ఓసారి సమీక్ష.. ప్లాట్ల కేటాయింపు వేగవంతం చేయాలి

## - గ్రామసభలు నిర్వహించి పెండింగ్ సమస్యలకు పరిష్కారం చూపాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి బ్యూరో ):**

ఉదండపూర్ రిజర్వాయర్ భూ నిర్వాసితుల పునరావాసం, పునర్నిర్మాణం (ఆర్అండ్ఆర్) సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. పునరావాస లేఅవుట్‌లో ప్లాట్ల కేటాయింపును వేగవంతం చేసేందుకు సర్పంచులు వెంటనే గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డితో కలిసి ఉదండపూర్ ఆర్అండ్ఆర్ సమస్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వల్లూరు, ఉదండపూర్ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, సంబంధిత జిల్లా అధికారులతో సమావేశమై ఇప్పటివరకు పూర్తయిన ప్రక్రియ, పెండింగ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**99 శాతం భూసేకరణ అవార్డులు పూర్తి:**

ఉదండపూర్, వల్లూరు, పోలేపల్లి, ఒంటిగుడిసె, శామగడ్డ తండా, చిన్నగుట్ట తండా, తుమ్మలగుట్ట తండా, రేగడిపట్టీ తండా తదితర గ్రామాల్లో నిర్వాసితులను గుర్తించి భూసేకరణ అవార్డులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఇళ్లను కూడా గుర్తించి నోటిఫై చేసి, వాటికి అవార్డులు జారీ చేయడంతో పాటు దాదాపు అన్ని పరిహారాలు చెల్లించినట్లు వివరించారు. ఇప్పటివరకు దాదాపు 99 శాతం భూసేకరణ అవార్డులు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. భూసేకరణ, ఇళ్ల ప్యాకేజీ, ఇళ్ల స్థలాలకు సంబంధించి ప్రభుత్వం నుంచి చెల్లించాల్సిన మొత్తాలను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. మిగిలిన ఒక శాతం లబ్ధిదారుల సమస్యలను కూడా ఒక్కొక్కటిగా పరిశీలించి పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

**గ్రామసభలతో ప్లాట్ల కేటాయింపు:**

ఆర్అండ్ఆర్ లేఅవుట్‌లో కేటాయించిన ప్లాట్లలో ఇళ్ల నిర్మాణానికి వీలుగా సర్పంచులు వెంటనే గ్రామసభలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో చర్చించి గ్రామసభ తేదీ, ప్రదేశాన్ని త్వరగా ఖరారు చేసి ప్లాట్ల కేటాయింపు ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు. లబ్ధిదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను క్రమబద్ధంగా స్వీకరించి, ప్రతి కేసుపై లిఖితపూర్వకంగా స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అర్హత లేని దరఖాస్తులను తిరస్కరిస్తే అందుకు గల కారణాలను, అర్హత ఉన్న కేసులను ఆమోదిస్తే సంబంధిత వివరాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.

**15 రోజులకు ఓసారి సమీక్ష :**

ప్రతి 15 రోజులకు ఒకసారి ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు సమావేశమై పెండింగ్ సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. అధికారుల మధ్య సమాచార లోపం లేకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్లాట్ల కేటాయింపుతో పాటు రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, పారిశుద్ధ్యం, శ్మశానవాటిక/ఖబరస్తాన్ తదితర మౌలిక వసతుల అవసరాలను ముందుగానే గుర్తించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**15 రోజుల్లో సమస్యల పరిష్కారానికి కృషి :**

**జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

ఆర్అండ్ఆర్ సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగంతో కలిసి కృషి చేస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. సర్పంచులు త్వరగా గ్రామసభలు నిర్వహించి, వచ్చే 15 రోజుల్లోపు పెండింగ్ అంశాలను సాధ్యమైనంత వరకు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్లాట్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్ కేసులను పరిశీలించి పరిష్కరించాలని



అధికారులను కోరారు. పునరావాస ప్రాంతంలో ఖబరస్తాన్/ శ్మశాన వాటిక, ఫంక్షన్ హాళ్లు, రహదారులు తదితర మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసు కుంటామని తెలిపారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపుపై ఇప్పటికే చర్యలు కొనసాగుతున్నాయని, సంబంధిత శాఖతో సమన్వయం చేసి త్వరితగతిన ఉత్తర్వులు వచ్చేలా ప్రయత్నిస్తామని చెప్పారు. ఆర్అండ్ఆర్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల పూర్తి జాబితాను తదుపరి సమావేశానికి సిద్ధం చేయాలని అధికారులను కోరారు. ప్రతి దరఖాస్తును ఒక్కొక్కటిగా పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పరిష్కరించలేని కేసుల విషయంలోనూ కారణాలను స్పష్టంగా లిఖితపూర్వకంగా తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, ఆర్డీఓ నవీన్, పంచాయతీరాజ్ ఎస్ఈ, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, వల్లూరు, ఉదండపూర్ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల జీపీలో సోషల్,రిసోర్స్ మ్యాప్‌ల పూర్తి మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

**ఇటిక్యాల (ప్రజాజ్యోతి) అక్టోబర్ 01:**

ఇటిక్యాల మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో మధ్యాహ్నం జీపీలో మ్యాపింగ్ పనుల పరిశీలన. గ్రామపంచాయతీలో గురువారం సోషల్ మ్యాప్,రిసోర్స్ మ్యాప్ తయారీ ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, రమాదేవి,ఎంపీవో సునీల్ అధికారులతో సందర్శించి సంబంధిత అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.





# వృద్ధాప్య దశలో సంతోషంగా ఉండాలి -న్యాయమూర్తి నిహారిక

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ నిహారిక బిజినపల్లి గ్రామం లూర్దునగర్ లో ఉన్న ప్రశాంత నిలయం వృద్ధాశ్రమం లో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ తరుపున ఆశ్రమంలో బిజినపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో సంయుక్తంగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరం అయిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి నిహారిక వృద్ధులతో మాట్లాడి వారి యోగ క్షేమాలను తెలుసుకుని మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని అడిగి,వారిచే పాటలు పాడించి ఉత్సాహపరిచి జీవితంలో వృద్ధాప్యదశ అనేది చివరిదశ కాబట్టి అందరూ ఆహ్లాదకరంగా,సంతోషకరంగా ఉండాలని అన్నారు. ఏమైనా సహాయం కావాలంటే మా సంస్థ ఆధ్వర్యంలో సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్‌ఆర్య ప్రభుత్వ న్యాయవాది,డాక్టర్ సృజన ఆసుపత్రి, ఆసుపత్రి సిబ్బంది,ఆశ్రమం నిర్వాహకురాలు సిస్టర్ లూసి, వృద్ధులు పాల్గొన్నారు.



# రిజర్వాయర్ ఉన్న తీరని తాగునీటి కష్టాలు

## పంపు మోటర్లు అందుబాటులో లేక త్రాగునీటి అవస్థలు

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**

రోజు రోజుకు ఎండలు తీవ్రమవుతున్న దృష్ట్యా సమీపంలో ఉన్న రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గిపోతుండడంతో త్రాగునీటి సమస్య ప్రజలకు జటిలమవుతుంది ఇప్పుడే గ్రామాలలో త్రాగునీరు సమస్య మొదలవుతుంది వీపనగండ్ల మండలంలోని 14 గ్రామపంచా యతీలలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందిస్తున్న విషయం తెలిసిందే అయితే వీపనగండ్ల బొల్లారం సంగినేనిపల్లి గ్రామాలలో ఈ సమస్య తీవ్రమవుతున్నది ఎల్లూరు రిజర్వాయర్ నుండి వీపనగండ్ల మండల కేంద్రం వరకు త్రాగునీరు సరఫరా నిత్యం జరుగుతుంది . అయితే ఆ రిజర్వాయర్ దగ్గర ఉన్న మూడు త్రాగునీటిని ఎత్తిపోసే పంపు మోటర్లు గతంలో అందుబాటులో ఉన్నవి అయితే ప్రస్తుతము రెండు మోటార్ల ద్వారానే త్రాగునీరు సరఫరా చేయడం వల్ల వాటి నుండి తక్కువ నీరు వస్తుండడంతో ప్రజలకు సరిగ్గా త్రాగునీటిని అందించలేకపోతున్నారు రోజువారిగా త్రాగునీరు మిషన్ భగీరథ ద్వారా వదులుతున్న అధికారులు అవి రోజు రోజుకు నీటి సరఫరా తగ్గించి గ్రామాలలో ఏరియా వారీగా ఐదు రోజులకు ఒకసారి వదులుతున్నారు దీనితో వీపనగండ్ల మండల కేంద్రంలో తాగునీటి సమస్య తీవ్రమవుతున్నది అదే విధంగా కిలోమీటర్ దూరంలో గోపాల్దిన్నె రిజర్వాయర్ ఉండగా ఆ పంప్ హౌస్ నుండి వీపనగండ్ల గ్రామంలో ఉన్న త్రాగునీటి ఫిల్టర్ బెడ్కు సరఫరా అవుతున్న నీటిని తోడు పోసే మోటర్ పంపులు రెండు ఉండగా ఒక్కదాని ద్వారానే నీళ్ళు సరఫరా చేయడం వల్ల దాని ద్వారా కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి ఈ గోపాలదిన్నె రిజర్వాయర్ నీటిని చిన్నంబావి మండలంకు త్రాగునీటికి సరఫరా అవుతున్నది అక్కడ కూడా త్రాగునీరు సమస్య ఏర్పడుతుంది దీనితో ప్రజలు ఎండాకాలంలో తాగునీటి సమస్య ఏర్పడవలసి ఉన్నదని ఇప్పటినుండి ఆ సమస్య జటిల మైతే రాబోవు రోజుల్లో త్రాగునీటి సమస్య ఇంకా ఎంత జటిలంగా ఉంటుందోనని భయపడుతున్నారు కాబట్టి అధికారులు ఎల్లూరు రిజర్వాయర్ నుండి అందించే ఇంకో మోటారు ను వెంబడే ఏర్పాటు చేయవలసినటువంటి అవసరము ఎంతైనా ఉన్నది దానితోపాటు గోపాలదిన్నె రిజర్వాయర్ నుండి వస్తున్న రెండు పంపుల లో ఒకటి పని చేస్తున్నది ఇంకోటి పనిచేస్తలేదు అది ఆ పంప్ హౌస్ లో లేదు అధికారులు త్వరలో దాని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు అదేవిధంగా గోపాలదిన్నె రిజర్వాయర్లో గతంలో వీపనగండ్ల మండల కేంద్రానికి త్రాగునీటి సమస్య తీర్చాలని



ఉద్దేశంతో రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 10 లక్షలు ఇవ్వడం జరిగింది . దానితో అక్కడ బావి ఏర్పాటు చేయడం జరిగింది కానీ అది వాడుకలో లేకపోవడం వల్ల అది పాడైపోయినది కావున దానికి నిధులు కేటాయించి మరమ్మతులు చేయిస్తే వీపనగండ్ల మండల కేంద్రంలో తాగునీటి సమస్య పూర్తవుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు కాబట్టి తక్షణమే నీటి సమస్య పరిష్కరించాలని లేనియెడల మండల కేంద్రంలోని ప్రజలు ఆందోళనకు సిద్ధమవుతున్నారని హెచ్చరిస్తున్నారు.

---

# కార్మికుల భద్రతకు బీమా పాలసీ తప్పనిసరి

### - లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)**

సామాజిక ఆరోగ్య భద్రతలో ప్రధాన భూమిక పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు కుటుంబాల భద్రతకు ప్రతి ఒక్కరూ బీమాపాలసీ పొందాల్సిన ఆవశ్యక త ఉందని నాగర్ కర్నూల్ లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు.గురువారం నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామం మరియు నాగర్ కర్నూల్ మున్సిపల్ కార్యా లయంలో స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించి,సఫాయి కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా చేపట్టే చిన్న మొత్తాల ఇన్సూరెన్స్ పాలసీలను ప్రతి కార్మికుడు తప్పనిసరి పొందాలని, ముఖ్యంగా 20 రూపాయలతో ప్రధానమంత్రి బీమా సురక్ష యోజన,436 తో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, వయసును బట్టి అటల్ పెన్షన్ యోజనతోపాటు పదేళ్లలోపు బాలికలకు సుకన్య యోజన వంటి సులభమైన వాయిదాలతో కూడిన బీమా పాలసీలను పొందాలన్నారు.పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల సైబర్ నేరాలు పెరుగుతున్నాయని వాటిపట్ల అప్రమత్తత అవసరమన్నారు. అనంతరం సఫాయి కార్మికులను సన్మానించి బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు స్టాఫ్ లక్ష్మణ్,సి.ఎఫ్.ఎల్ కౌన్సిల్స్ శశిపాల్ రెడ్డి,రాకేష్, బిజినెస్ కరస్పాండెంట్స్ మల్లయ్య,సాయి శంకర్,ఎఫ్.ఎల్సి శేషయ్య తదితరులు ఉన్నారు.




---

# రోస్టర్ సవరణ సాధన కోసం వాల్ పోస్టర్ విడుదల...

రోస్టర్ సవరణ సాధనకై అక్టోబర్ 4న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని మాగనూర్ మండల కేంద్రంలో మాల సంఘాల నేతలు వాల్ పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అనంతరం రోస్టర్ విధానం ద్వారా ఆయా సామాజిక వర్గాలకు రిజర్వేషన్ ఫలాలను అందిస్తామని ప్రభుత్వం ప్రజలను నమ్మించి అశాస్త్రీయ పద్ధతిలో రోస్టర్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రోస్టర్ విధానాలు అమలు చేయడంలో ప్రభుత్వం దగ్గర విధివిధానాలు రూపకల్పన లేకపోవడంతో ఇష్టానుసారంగా రిజర్వేషన్లను రోస్టర్ విభాగం పేరుతో గ్రూప్ త్రీ లో ఉన్న మాల,మాల 28 ఉప కులాలకు చెందిన విద్యార్థి, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. రిజర్వేషన్ అమలు తర్వాత వచ్చిన ఏ నోటిఫికేషన్లలో కూడా గ్రూప్ త్రీ సామాజిక వర్గాలకు ఒక పోస్ట్ కూడా కేటాయించకపోవడం ఎంతవరకు న్యాయమని మండిపడ్డారు. ముఖ్యంగా 15% రిజర్వేషన్ అనే పద్ధతిని ప్రభుత్వాలు కొనసాగించడం లేదన్నారు. ఓపెన్ క్యాటగిరి పేరుతో ఎన్ని పోస్టులు ఉన్నా కూడా అందులో సగం పోస్టులు ఓపెన్ క్యాటగిరి పేరుతో పక్కకు పెట్టి రిజర్వేషన్ కేటగిరీలకు సంబంధించిన వారికి జీరో పర్సెంట్ రిజర్వేషన్ అమలు చేసి మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. రోస్టర్ సవరణ చేసి మాలలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు నారాయణ,ఎస్. ఆంజనేయులు, బాల్ దాస్ వేణు, సగరం మారెప్ప, రాఘవేంద్ర, మహేష్, రాజు, శ్రీను,బ్యాగరి నరసింహులు,కథలప్ప, మధు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



---

# గ్రామసభలకు పకడ్బందీ ఏర్పాట్లు

### - వీబీజీ రామ్-జీ కింద నిర్వహణకు అధికారుల సమన్వయం కీలకం

### అధికారులకు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి బ్యూరో):**



వీబీజీ రామ్-జీ కింద శుక్రవారం నుంచి నిర్వహించనున్న గ్రామసభలను సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.గ్రామసభల ఏర్పాట్లు, పురోగతిపై గురువారం కలెక్టరేట్ నుంచి సంబంధిత అధికారులతో వెబెక్స్ ద్వారా ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలతో గ్రామసభల నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, అధికారుల సమన్వయం, కార్యక్రమం అమలు తీరుపై సమీక్షించారు. గ్రామసభలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆయన సూచించారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, గ్రామసభల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మండల స్థాయిలో గ్రామసభల ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత కార్యక్రమం ప్రకారం సమావేశాలను విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ నర్సింహులు, గృహ నిర్మాణ శాఖ పీడీ ఉపేందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇండ్లకు అడ్డంగా నిలిచిన 'షికంజా మాలిక్' ఎవరు..?

– మౌలాలి గుట్టలో G2లో పిచ్చుక గూళ్ళు.. మూడేళ్లుగా తాళాలు మాత్రం లేవు.!

– పట్టాలు లేవు.. ఎన్వోసీలు లేవు.. కేటాయింపులపై స్పష్టత లేదు..!

– హామీలు ఎన్నో.. దీక్షలు 18 రోజులు.. ఇప్పుడు 'పాలమూరు టు ప్రజాభవన్' పాదయాత్ర

– ఇళ్ల కోసం కాదు.. హక్కు కోసం జర్నలిస్టుల సమరయాత్ర..!

**మహబూబ్‌నగర్ అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి బ్యూరో):**

చరిత్రలో చిలకల గురించి రాశారు.. పావురాల గురించి రాశారు.. గదే జాతిలో పుట్టిన కాకుల గురించి రాయలే.. ఇది కడుపు మండిన కాకుల కథ. జమానా జమానాకెల్లి నడిచే శవాల కథ.. అమ్మరొమ్ములో పాలు లేక రక్తం బోసి పెంచిన ఓ జాతి కథ.. ఒక దగడ్ వొచ్చి మొత్తం జాతిలో జోష్ తెచ్చిండు. థూ అనిపించుకున్న కాకులు తల్వార్‌లు పట్టినాయ్.. ప్రజల కోసం రెక్కలు విప్పి తిరిగే కాకుల గూటి గురించి ఎవరూ పట్టించుకోలేదు. ఇది అలాంటి ఒక గూటి కథ.ప్రజల కష్టాలను అక్షరాలుగా మలిచి అధికారుల తలుపులు తట్టే జర్నలిస్టుల జీవితాల్లోనే ఏళ్ల తరబడి ఒక ప్రశ్న వేలాడుతోంది.

### "మాకు ఇల్లు ఎప్పుడు ఇస్తారు..?"

ప్రజల సమస్యలకు శీర్షికలు పెట్టే చేతులు.. ఇప్పుడు తమ సమస్యకు సమాధానం కోసం రోడ్డెక్కుతున్నాయి.మౌలాలి గుట్టలో గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షణలో నిర్మించిన మౌలాలి గుట్టలోని జి+2 ఇళ్ల సముదాయం.. జర్నలిస్టుల ఆశలకు ప్రతీకగా నిలిచింది. జర్నలిస్టులకు ఇళ్ల కేటాయింపుపై ప్రక్రియ ముందుకు సాగిందని సంఘాలు చెబుతున్నాయి. కానీ కాలం గడిచింది. భవనాలు ఉన్నాయి...తలుపులు ఉన్నాయి...తాళాలు ఉన్నాయి... కానీ జర్నలిస్టు చేతిలో ఆ తాళంచెవి మాత్రం లేదు.!

### ఇదే ఇప్పుడు పాలమూరు జర్నలిస్టుల గుండెల్లో మండుతున్న ప్రశ్న..!!

మూడేళ్లు గడిచాయి.. తాళాలు మాత్రం ఎందుకు తెరుచుకోలేదు.? ఒక ఇల్లు కట్టడానికి ఇటుకలు కావాలి.. సిమెంట్ కావాలి.. ఇంజినీర్లు కావాలి.. కాంట్రాక్టర్లు కావాలి. కానీ ఒక ఇల్లు లబ్ధిదారుడికి ఇవ్వడానికి ఇంతకాలం ఎందుకు కావాలి..? మౌలాలి గుట్టలో నిర్మించిన జి+2 ఇండ్ల విషయంలో ఇదే ప్రశ్న. నిర్మాణం పూర్తయిందా.?అయితే అప్పగింత ఎందుకు లేదు.? కేటాయింపు జరిగిందా.? అయితే పట్టాలు ఎందుకు లేవు.?ప్లాట్లు కేటాయించారా.?అయితే ఎన్వోసీలు ఎందుకు లేవు.? అర్హతలు పరిశీలించారా.?అయితే తుది జాబితాపై స్పష్టత ఎందుకు లేదు.?

### ప్రశ్నలు ఎన్నో.. సమాధానాలు మాత్రం శూన్యం..?

"తాళం వేసిన తలుపు తెరవడానికి తాళంచెవి సరిపోతుంది.. కానీ ఫైల్‌కు వేసిన తాళం తెరవడానికి ఎవరి సంతకం కావాలి.?" ఇండ్ల తాళాలు ఇవ్వన్నీయకుండా అడ్డుకుంటున్న ఆ "షికంజా మాలిక్" ఎవరు.? ఇదే ఇప్పుడు పాలమూరు జర్నలిస్టుల మధ్య వినిపిస్తున్న వ్యంగ్యమైన ప్రశ్న. ఇళ్లకు అడ్డుపడుతున్నది ఎవరు.?ఒక అధికారి అయితే.. ఆ అధికారి ఎవరు.? ఒక ఫైల్ అయితే.. ఆ ఫైల్ ఎక్కడ ఆగింది.? ఒక నిబంధన అయితే.. ఆ నిబంధన ఏమిటి.? ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తే.. ఆ అభ్యంతరం ఏమిటి.? ఎన్వోసీ సమస్య అయితే.. దాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత ఎవరిది.?అసలు ఈ తాళం వెనుక ఉన్న 'షికంజా మాలిక్' ( ప్రజా ప్రతినిధి) ఎవరు.? ఇది ఆరోపణ కాదు. ఇది పాలమూరు జర్నలిస్టులు అధికార వ్యవస్థను అడుగుతున్న సూటి ప్రశ్న. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఫైల్ ఆగొచ్చు.. కానీ సమాధానం ఆగకూడదు.

### 18 రోజుల దీక్షలు.. కురిసిన హామీల వర్షం.!

ఇళ్ల కోసం జర్నలిస్టులు 18 రోజుల పాటు రిలే దీక్షలు చేశారు. దీక్షా శిబిరానికి పదవులున్న లేని నాయకులు వచ్చారు. పదవులు సాధించారు. హామీలు ఇచ్చారు.నిమ్మరసం ఇచ్చారు. "త్వరలో ( నెల రోజుల్లో) సమస్య పరిష్కరిస్తాం" అన్నారు. ఆ మాటలు విన్న




జర్నలిస్టులు ఆశపడ్డారు. కానీ ఇప్పుడు ఆ హామీల వైపు చూస్తే.. నిమ్మరసం అయిపోయింది..దీక్ష ముగిసింది.. నెలలు గడిచాయి.. సంవత్సరాలు గడిచాయి.. కానీ తాళంచెవి మాత్రం చేతికి రాలేదు.!"మాట ఇచ్చి మరిచిపోవడం రాజకీయంలో సాధారణమైపోతే.. మాటను నమ్మినవాడి పరిస్థితి ఏమిటి.?" అని జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. ప్యారడైజ్‌లో సవారీలు గుర్తింపు కోసం పోరాటం చేశారు.. పాలమూరులో గూటి కోసం జర్నలిస్ట్ లు పోరాటం చేస్తున్నారు.! ఆ సినిమాలో మనుషులు తమ గుర్తింపు కోసం పోరాడాల్సి వచ్చింది. పాలమూరులో మాత్రం ప్రజాస్వామ్యానికి అద్దం పట్టే జర్నలిస్టులు తమ ఇంటి హక్కు కోసం పోరాడాల్సిన పరిస్థితి వచ్చిందని జర్నలిస్ట్ సంఘాల నాయకులు అంటున్నారు. అక్కడ గుర్తింపు కోసం పోరాటం అయితే.. ఇక్కడ "మా గూడు ఎక్కడ.?" అనే ప్రశ్న. అక్కడ మనిషి తన ఉనికి కోసం నిలబడితే..ఇక్కడ జర్నలిస్టు తన కుటుంబానికి ఒక చిరునామా కోసం నిలబడుతున్నాడు. ఇది కేవలం ఇళ్ల పోరాటం కాదు..ఇది గుర్తింపు కోసం పోరాటం. ఇది హక్కు కోసం పోరాటం. ఇది హామీ అమలుకు పోరాటం.

### పట్టాలు లేవు.. తాళాలు లేవు.. ఎన్వోసీలు లేవు.!

పాలమూరు జర్నలిస్టుల ఇళ్ల సమస్యను ఒక్క మాటలో చెప్పాలంటే..
ఇల్లు లేదు అనడం కాదు..ఇల్లు ఉన్నా హక్కు పత్రం లేదు.
ప్లాటు ఉన్నా ఎన్వోసీ లేదు.
భవనం ఉన్నా తాళం లేదు.
తాళం ఉన్నా తాళంచెవి లేదు. హామీ ఉంది.. అమలు లేదు.! అమలు చేసే మనసు లేదు..!

### ఇంతకంటే విచిత్రమైన పరిపాలనా పజిల్ ఇంకేముంటుంది.?

"అరచేతిలో వైకుంఠం చూపించి.. గడప దాటనివ్వకపోవడం" అన్న సామెత గుర్తుకొస్తోందని జర్నలిస్టులు అంటున్నారు. ప్రజల ఇళ్ల సమస్యపై వార్తలు రాసిన చేతులకే ఇప్పుడు గూడు కోసం వార్త రాసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రతిరోజూ.. పేదల ఇళ్ల సమస్యపై వార్తలు. భూమి సమస్యపై వార్తలు. పట్టాల సమస్యపై వార్తలు. అక్రమ నిర్మాణాలపై వార్తలు. ప్రభుత్వ పథకాల అమలుపై వార్తలు.అధికారుల నిర్లక్ష్యంపై వార్తలు. ప్రజాప్రతినిధుల హామీలపై వార్తలు. ఇప్పుడు అదే జర్నలిస్టులు తమ జీవితాల్లోని సమస్యపై తామే వార్తగా మారాల్సి వచ్చింది. "ఇతరుల ఇళ్లకు చిరునామాలు వెతికిన జర్నలిస్టులు.. తమ ఇళ్లకు చిరునామా కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం కాలం వేసిన పెద్ద పనిష్మెంట్ కాదా..?"

### 'పాలమూరు టు ప్రజాభవన్'.. ఇక మాట కాదు, మహాపాదయాత్రే.!!

ఇక వినతులు చాలాయి. దీక్షలు చాలాయి. హామీలు చాలాయి. ఎదురు చూపులు చాలాయి. అందుకే అక్టోబర్ 10న "పాల మూరు టు ప్రజాభవన్" పాదయా త్రకు జర్నలిస్టులు సిద్ధమవు తున్నారు. ఇది ఒక సాధారణ పాదయాత్ర కాదు. పాలమూరు నుంచి ప్రజాభవన్ వరకు నడిచేది కాళ్లు మాత్రమే కాదు..మూడేళ్ల నిరీక్షణ.18 రోజుల దీక్షల బాధ. ఇచ్చిన హామీల జ్ఞాపకం. తాళం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల ఆశ. వేసే ప్రతి అడుగు ఒక ప్రశ్న. "ఇల్లు ఎప్పుడు?" ప్రతి నినాదం ఒక డిమాండ్. "హామీ కాదు.. అమలు కావాలి!" ప్రతి అడుగు ప్రభుత్వానికి ఒక గుర్తు. "జర్నలిస్టుల సమస్య కూడా ప్రజా సమస్యే!"

### ""పాలకులం కాదు సేవకులం"" అనే బ్యానర్‌కు.. తాళంచెవి అనే సమాధానం ఎప్పుడు..?

బ్యానర్లపై "ప్రజల సేవకులం" అని రాయడం ప్రజాస్వామ్య రాజకీయాల్లో సాధారణమే. కానీ సేవకుడి అసలు పరీక్ష బ్యానర్‌పై కాదు.. బాధితుడి తలుపు ముందు ఉంటుంది. జర్నలిస్టుల ఇళ్ల సమస్యను పరిష్కరించి తాళంచెవి చేతిలో పెట్టిన రోజే ఆ సేవకు అర్థం కనిపిస్తుందని జర్నలిస్ట్ సంఘ నాయకులు అంటున్నారు. బ్యానర్‌పై 'సేవకులు'.. ఫైల్‌పై 'పెండింగ్'..ఇదేనా సేవా వ్యవస్థ.? అని వారు ప్రశ్నిస్తున్నారు.

### ఇప్పుడు సమాధానం చెప్పాల్సింది ఎవరు.?

మౌలాలి గుట్టలోని జి+2 ఇళ్ల ప్రస్తుత పరిస్థితి ఏమిటి.? ఎంతమంది జర్నలిస్టులకు కేటాయింపు జరిగింది.? కేటాయింపుల ప్రక్రియ ఏ దశలో ఉంది.? పట్టాలు ఎందుకు ఇవ్వలేదు.? ఎన్వోసీలు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి.? తాళాలు ఎందుకు పంపిణీ కాలేదు.? ఏ శాఖ వద్ద ఫైల్ పెండింగ్‌లో ఉంది.? ఏదైనా న్యాయపరమైన, పరిపాలనా లేదా సాంకేతిక అడ్డంకి ఉంటే అది ఏమిటి.? ప్రభుత్వం ఈ ప్రశ్నలకు తేదీలతో, ఫైళ్లతో, ఉత్తర్వులతో సమాధానం చెప్పాలి. ఎందుకంటే.. "ఊరంతా తెలిసిన విషయం.. అధికార కార్యాలయంలో మాత్రం ఫైల్ రహస్యంగా ఉండకూడదు."

### ఇక తాళం తెరుచుకోవాల్సిందే.!

పాలమూరు జర్నలిస్టుల పోరాటం ఇప్పుడు ఒక కీలక మలుపు తిరిగింది.మూడేళ్ల నిరీక్షణకు ముగింపు ఎప్పుడు.? 18 రోజుల దీక్షలకు ఫలితం ఎప్పుడు.? హామీలకు కార్యరూపం ఎప్పుడు.? పట్టాలకు తేదీ ఎప్పుడు.?ఎన్వోసీలకు పరిష్కారం ఎప్పుడు? ఇళ్లకు తాళాలు ఎప్పుడు.? ఈ ప్రశ్నలకు సమాధానం కోసం పాలమూరు నుంచి ప్రజాభవన్ వైపు జర్నలిస్టుల అడుగులు పడుతున్నాయి. "గూటి కోసం కాకి కూస్తే అది అరుపు కావచ్చు..హక్కు కోసం జర్నలిస్టు కూస్తే అది ప్రజాస్వామ్య స్వరం." ఆ స్వరం ఇప్పుడు పాలమూరు గల్లీలను దాటి ప్రజాభవన్ గడపకు చేరబోతోంది. తాళాలు తెరవాల్సింది ఇళ్లకే కాదు..ఏళ్లుగా మూసుకుపోయిన ఫైళ్లకూ! హామీలు చెప్పాల్సింది కాదు..అమలు చేయాల్సిన సమయం వచ్చింది.! పాలమూరు టు ప్రజాభవన్ ఇది కేవలం పాదయాత్ర కాదు.. జర్నలిస్టుల గూటి కోసం సాగుతున్న హక్కుల ప్రయాణం.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో ఓటర్లకు ఇబ్బంది కలిగించకూడదు

## -పబ్లిక్ ఫస్ట్ నినాదంతో ఎన్నికల సిబ్బంది పనిచేయాలి

## -అధికారులు ఇంటింటికి వచ్చి ధ్రువపత్రాలను తీసుకుంటారు

## -జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 01-ప్రజా జ్యోతి**

ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నోటీసులు జారీ చేసిన అనంతరం సంబంధిత ధ్రువపత్రాలను ఇంటి దగ్గరికి వెళ్లి బూత్ లెవెల్ అధికారులు సంబంధిత ధ్రువపత్రాలను తీ సుకోవాలని,పబ్లిక్ ఫస్ట్ నినాదంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎన్నికలఅధికారి హేమంత కేశవ్ పాటిల్ సూచించారు.గురువారం రాష్ట్ర ఎన్నికల అధికారి హైదరాబాద్ నుండి జిల్లా ఎన్నికల అధికారు లు,ఈ.ఆర్.ఓ,ఏ.ఈ.ఆర్.ఓ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశ హాల్ నుండి అదనపు కలెక్టర్ చెన్నయ్య, సబ్ కలెక్టర్ సలోని చాబ్రతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పాల్గొన్నారు.ఎస్ఐఆర్ -2026 ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తూ,ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దశను పారదర్శకంగా పూర్తి చేయాలని సీ.ఈ.ఓ సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 100% నోటీసులు పంపిణీ చేసిన మొదటి జిల్లా నాగర్ కర్నూల్ జిల్లా అని,నోటీసులు పంపిణీ చేసిన వారిలో కొంతమంది ఇప్పటికే హియరింగ్ కు హాజరయ్యారని ఇప్పటివరకు హియరింగ్ కు హాజరుకాని వారి ఇంటి వద్దకే సంబంధిత బూత్ లెవెల్ అధికారి వెళ్లి క్షేత్రస్థాయిలో సంబంధిత




ధ్రువపత్రాలు తీసుకోవాలని డాక్యుమెంట్ వెరిఫికేషన్ అనివార్యం అనుకున్న పరిస్థితులలో ఆన్లైన్ సౌకర్యాన్ని ఉపయోగించు కోవచ్చని, ఓటర్ కు ఎలాంటి ఆటంకం కల్పించకూడదన్నారు. అన్ మ్యాపింగ్ వివరాలను సంబంధిత ఈ.ఆర్.ఓ, ఏ. ఈ.ఆర్.ఓ లు తమపరిధిలోని కార్యాలయాలలో నోటీసు బోర్డులలో ప్రచురించాలని ఇప్పటివరకు జిల్లాలో 263 ఇన్ఎలిజిబుల్ ఓట్లను గుర్తించి,అదేవిదంగా ఫామ్ 6,7,8 లో భాగంగా 6,665 దరఖాస్తులు అందినట్లు జిల్లా అధికారులు కలెక్టర్కు వివరించారు. ఫామ్ 6,7,8 లో భాగంగా వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని,జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని, 31-10-2023 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి అర్హత కలిగిన వ్యక్తులుసంబంధిత



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకర్గానికి చెందినవారైతే రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా నమోదు చేసుకోవచ్చని 31.10.2023 తేదీని ఓటరు నమోదు అర్హత తేదీగా పరిగణించరాదని, ప్రస్తుత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియకు 01.11.2026 ను అర్హత తేదీగా పరిగణించాలని,గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన వారు కూడా ప్రస్తుత నమోదు ప్రక్రియలో మరోసారి తమ పేర్లను నమోదు చేసుకోవాలని,ఓటరు నమోదుకు సమర్పించే మార్కుల మెమో, జిరాక్స్ ప్రతిని గెజిటెడ్ అధికారి ద్వారా ధృవీకరించి సమర్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో సంబంధిత ఓటరు నమోదు అధికారులు,కలెక్టరేట్ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికల భద్రతకు నిరంతర నిఘా

## - వేధింపులపై షీ టీమ్స్ ఉక్కుపాదం..

## మానవ అక్రమ రవాణా, బాల్యవివాహాలపై ప్రత్యేక దృష్టి

## - సెప్టెంబరులో 17 ఫిర్యాదులు.. 13 మందిని పట్టుకున్న పోలీసులు

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి బ్యూరో):**

మహిళలు, బాలికలు, విద్యార్థినుల భద్రతకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. షీ టీమ్స్, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో నిరంతరం నిఘా, అవగాహన కార్యక్రమాలు, రక్షణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో షీ టీమ్స్ సిబ్బంది సాధారణ దుస్తుల్లో నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు. మహిళలు, బాలికలపై వేధింపులకు పాల్పడే వారిపై ఫిర్యాదుల ఆధారంగా తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.




### సెప్టెంబరులో షీ టీమ్స్ చర్యలు

సెప్టెంబర్ నెలలో షీ టీమ్స్‌కు 17 ఫిర్యాదులు అందగా, 16 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు. వేధింపులకు పాల్పడుతూ 13 మందిని ప్రత్యక్షంగా పట్టుకున్నారు. మరో 3 కేసుల్లో ఎలక్ట్రానిక్ పెట్టీ కేసులు, ఒక ఆన్‌లైన్ పిటిషన్‌ను నమోదు చేశారు.అదే నెలలో 26 అవగాహన కార్యక్రమాలు, 50 ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, తెలంగాణ మోడల్ పాఠశాలలు, వసతి పాఠశాలలు, కేజీబీవీలలో వేధింపులు, ర్యాగింగ్, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల వినియోగం, మంచి స్పర్శచెడు స్పర్శ, బాల్యవివాహాల నివారణ, స్వీయ రక్షణ, టీ-సేఫ్, అత్యవసర పోలీస్ సేవలపై అవగాహన కల్పిస్తున్నారు.మహిళలు, బాలికలు లేదా విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు గురైనా వెంటనే షీ టీమ్ 8712659365 లేదా డయల్-100కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

### మానవ అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్‌లో పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో 11 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మానవ అక్రమ రవాణాకు అవకాశం ఉన్న 70 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు.మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, అక్రమ దత్తత, మహిళలుబాలికలపై నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మైనర్లను పనుల్లో పెట్టుకోవడం, అక్రమంగా తరలించడం, విక్రయించడం లేదా కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

### బాల్యవివాహాన్ని అడ్డుకున్న పోలీసులు

జడ్చర్ల ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలికకు ఇంటి వద్ద వివాహం జరిపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం అందడంతో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం పోలీసులు వెంటనే స్పందించారు. బాలికను రక్షించి, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం సంబంధిత బాలల సంరక్షణ అధికారులకు సమాచారం అందించి బాలికను రాష్ట్ర సంరక్షణ గృహానికి తరలించారు. మహిళలు, బాలికలు, చిన్నారులపై నేరాలు, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ లేదా మానవ అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం ఉన్నవారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ సూచించారు.అత్యవసర పోలీస్ సేవలు: 112షీ టీమ్: 8712659365మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం: 8712680066చైల్డ్‌లైన్: 1098సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు. మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎస్పీ డి.జానకి పేర్కొంటూ, ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

# క్రీడల్లో ఖాకీ సత్తా!

## - రాష్ట్ర పోలీస్ క్రీడా పోటీల్లో మహబూబ్‌నగర్ పోలీసుల మెరుపు ప్రదర్శన

## రెండు విభాగాల్లో పతకాలు.. అభినందించిన ఎస్పీ జానకి







**మహబూబ్‌నగర్, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి బ్యూరో):**

విధి నిర్వహణలోనే కాదు.. క్రీడా మైదానంలోనూ మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ సిబ్బంది తమ సత్తా చాటారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడా పోటీలు2026లో వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి రెండు పతకాలను సాధించి జిల్లా పోలీస్ శాఖకు గుర్తింపు తీసుకువచ్చారు.తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ ప్రాంగణంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీల్లో మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. బ్యాడ్మింటన్ జంటల విభాగంలో డీఏఆర్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ లింగం, టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ శేఖర్ కలిసి రజత పతకం సాధించారు.అదేవిధంగా లాన్ టెన్నిస్ జంటల విభాగంలో డీఏఆర్‌కు చెందిన హెడ్ కానిస్టేబుళ్లు ఇమ్రాన్, లింగం జోడీ కాంస్య పతకం సాధించి జిల్లా పోలీస్ శాఖకు గౌరవం తీసుకువచ్చింది.క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ దరావత్ జానకి అభినందించారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం అభినంద నీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఏకాగ్రత, జట్టు స్ఫూర్తిని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ శాఖకు పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారి ప్రతిభను మరింత మెరుగుపరుచుకునేందుకు శాఖ తరఫున అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని వెల్లడించారు.

# మానవత్వాన్ని చాటుకున్న ఆరాధ్య పాఠశాల

## - చైర్మన్ మధుసూదన్

**మాగనూరు,అక్టోబర్ 01(ప్రజా జ్యోతి)**

పేగడబండ గ్రామానికి చెందిన రాము ఇటీవల వాగులో మునిగి మృతి చెందడంతో, ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు పదో తరగతి స్నేహితులు రూ.22 వేల ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా రాము ముగ్గురు పిల్లలకు ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు ఆరాధ్య హైస్కూల్‌లో ఉచిత విద్య అందిస్తామని పాఠశాల చైర్మన్ సగరం మధుసూదన్ హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని పదో తరగతి స్నేహితులు భరోసా కల్పించారు.

